

పెద్దదర్గా పరిసరాల్లో ఎస్‌పి పర్యటన

కడప అర్బన్ : నగరంలోని ప్రఖ్యాత పెద్ద దర్గా ఉరుసు నేపథ్యంలో పెద్ద ఎత్తున ప్రజలు రానుండటంతో ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఊరేగింపు జరిగే ప్రాంతాల్లోని వివిధ కూడళ్లలో మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో ప్రజల సౌకర్యాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు, దర్గా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఊరేగింపు జరిగే ప్రాంతాలను పరిశీలించారు. పెద్ద దర్గా నుంచి మాసాపేట సర్కిల్ వద్ద ఉన్న చిన్న దర్గా, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్ స్టాండ్, అకులు వీధి, సెవెన్ రోడ్స్, గోకుల్ సర్కిల్, పాత ఎన్ టౌన్ పిఎస్ సర్కిల్, బిషప్ స్ట్రీట్, మండి బజార్, బళ్లారి రోడ్‌ను పరిశీలించి చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కాలువల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో దర్గా సందర్శకులు వచ్చే వారు ప్రమాదాల బారిన పడకుండా విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రూ. 26 వేల జీతం ఇవ్వాలి
- డిసెంబర్ 8 నుంచి నిరవధిక సమ్మె దీక్షలు
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



జమ్మలమడుగు : అంగన్వాడీలనుద్దేశించి మాట్లాడుతున్న మనోహర్

ప్రజాశక్తి- జమ్మలమడుగు

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని, వారిని పర్మినెంట్ చేసి రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు పాదయాత్రలో అంగన్వాడీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇవ్వకపోవడం దారుణం అన్నారు. గర్భిణులు, బాలింతలకు ఫేస్ యాప్‌ను ఏర్పాటు చేసి ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. వెంటనే రద్దు చేయాలని కోరారు. ఐసిడిఎస్‌కు నిధులు కేటాయించి పిల్లల అభివృద్ధికి సహకరించాలన్నారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కు సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సెంటర్ నిర్వహణకు ప్రతినెలా ఒక గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సఫరా చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ల గా మార్చాలని పేర్కొన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. చివరగా ఐసిడిఎస్ జమ్మలమడుగు ప్రాజెక్టు కార్యదర్శి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి పథకానికి నిధులు సక్రమంగా కేటాయించకపోవడం వల్ల పోషకాహార లోపం కొనసాగుతుందన్నారు. అంగన్వాడీ విద్యను బలోపేతం చేసి వారికి యూనిఫారమ్ అమ్మఒడి, అమలు చేయాలన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. వచ్చే నెల 8న జరిగే నిరవధిక సమ్మెకు మద్దతు తెలపాని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కె. లక్ష్మీదేవి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు విజయ్ కుమార్, సిఐటియు జమ్మలమడుగు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్, ఏసుదాసులు, అంగన్వాడీ వర్కర్స్ కమిటీ సభ్యులు హైమావతి, రమాదేవి, సుబ్బ నరసమ్మ, గంగాదేవి, రాజు, దివాకర్, ప్రసాద్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :**అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. బైవరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం సమస్యల పరిష్కారానికై అంగన్వాడీలు సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఒకు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ, పోరుమామిళ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు వినోదదేవి, టేకురుపేట, పోరుమామిళ్ల, కవలకుంట్ల, కలసపాడు, కాశినాయన సెక్టార్ లీడర్లు దస్తగిరమ్మ, రేణుకమ్మ, జ్యోతిమ్మ, విజయమ్మ, జోత్స్న, రమాదేవి, శ్రీదేవి, వాణి, ఫాతిమా రోశమ్మ రవణమ్మ, అంగన్వాడీ టీచర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. పులివెందుల అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మావతి, ప్రధాన కార్యదర్శి సలీమా, మండల నాయకురాలు స్వప్న, కళ, మమత, శ్రీలత, జ్యోతి, సుధ, పద్మ, లక్ష్మీదేవి, సుజాత, అపర్ణ, వెంగమ్మ, వెంకటలక్ష్మి, బిందు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని స్థానిక రూరల్ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యానారాయణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ధర్నాలో అంగన్వాడీ అధ్యక్షురాలు రాణి, గీత, సువార్తమ్మ, నాగలక్ష్మి, సునీత అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు డిమాండ్ చేశారు. సోమవారం కడప రూరల్ సిడిఒ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్ల ఆందోళనకు డివైఎఫ్ఐగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు నాగలక్ష్మి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు సంటేమ్మ, సావిత్రి, కృష్ణవేణి, పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ జాబితా పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి - కడప

జిల్లాలో ఓటర్ల సవరణ జాబితా తయారీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఓటర్ల సవరణ జాబితా 2024 పై జిల్లాలోని ఏడు నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ఎన్నికల కమిషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డుప్లికేట్ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వెంటనే తొలగించాలన్నారు. జిల్లాలో ఫారమ్ -6 ఫారమ్-7, ఫారమ్-8 పెండింగ్‌లను ఎప్పటికప్పుడు పూర్తి చేసి అప్డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు వచ్చి 30 రోజులు దాటిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. బిఎల్‌ఒలతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఇఆర్‌ఒలను సూచించారు. అలాగే ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులను సూక్ష్మ దృష్టితో పరిశీలించి ఓటర్ల సవరణ జాబితాను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఇతర నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ జ్ఞానేంద్ర పాల్గొన్నారు.


అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

కులగణనపై విస్తృత ప్రచారం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమం ప్రతి కుటుంబంలో పక్కాగా, పారదర్శకంగా నిర్వహించేలా ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డ్ మీటింగ్ హాలులో ఎన్నికల సన్నద్ధత, క్యాస్ట్ సర్వే, ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణ, ఏపీ వై నీడ్స్ జగన్, నాడు-నేడు అభివృద్ధి పనులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ప్రోగ్రెస్, జగనన్నకు చెబుదాం ఇష్యూస్ పెండింగ్‌పై జెసి గణేష్‌కుమార్, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్‌తో కలిసి మండల అధికారులతో వీసీ ద్వారా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్లందరూ పోలింగ్ స్టేషన్ల వద్ద సదుపాయాలను కల్పించాలన్నారు. డిఆర్‌ఒ ఆధ్వర్యంలో నోడల్ ఆఫీసర్ల ఇన్నెట్ నిర్వహణ ఉండబోతున్నారు. తాత్కాలిక స్ట్రాంగ్ రూములను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని రకాల ఫారమ్స్ వివరాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. కులగణన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 27 నుంచి నిర్వహిస్తారన్నారు. కలెక్టరేట్ నుంచి క్యాస్ట్ సర్వే కోసం నోడల్ అధికారులను నిర్ణయిస్తామన్నారు. డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభమవుతాయన్నారు. పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు నిర్దేశ గడువు లోపు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తగా ప్రణాళికలు చర్యలకు సన్నద్ధం కావాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రెఫరల్ కింద నమోదైన కేసులను వారిని గుర్తించిన సర్వీసులు త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక బోర్డ్ మీటింగ్ హాలు నుంచి కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒలు మధుసూదన్, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, సిపిఒ వెంకటరావు, డ్వామా పీడీ యదుభూషణ్ రెడ్డి, ఆనంద్ నాయక్, హౌసింగ్ కృష్ణయ్య, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

- కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ కార్మికులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో సుంకర కిరణ్ అధ్యక్షతన కార్మికులు మోకాళ్ల పై కూర్చొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను, రెగ్యులర్ చేయాలనే ప్రదానం డిమాండ్ అన్నారు. కోవిడ్ -19 కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని, పిహెచ్ డ్రైవర్స్‌కి హెల్త్ అలవేన్స్ ఇవ్వాలని, అడిషనల్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. క్లాప్ డ్రైవర్లకు రూ. 18500 వేతనం చెల్లించాలని, డ్రైవర్ల కు రూ.32500 ఇవాలని, ఎలక్ట్రీషన్ సిబ్బందికి స్కిల్డ్,సెమీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. తడిచెత్త పొడిచెత్త వేరు చేయించడం లో కార్మికులు తీవ్రంఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎందుకంటే అందులో డైఫర్‌లు, ప్యాడ్‌లు, చాలా వస్తున్నాయని చెప్పారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చు కునేందుకు మంగళవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించే వంట వార్పుకు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మున్సిపల్‌కార్మికుల పట్ల మొండి వైఖరి వీడి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డిసెంబర్ మొదటి వారంలో నిరవధిక సమ్మెకు కార్మికుల సిద్ధమవుతామని హెచ్చరించారు. అప్పటికి అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతమని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ గోపి, నాయకులు పుల్లయ్య, నాగరాజు, ఆనంద్, అదాం,శివ, మహిళకార్మికులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ సంక్షేమ సంఘం (సిఐటియు అనుబంధం) ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శి సాల్మన్ కోరారు. రాష్ట్ర సంఘం పలుపుమేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటమేరకు మున్సిపల్ కార్మికులనందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. పనికితగ్గ వేతనం ఇవ్వాలన్నారు. నేటి ధరలకనుగుణంగా వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఆప్కాస్ రద్దు చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు సత్యనారాయణ, అధ్యక్షులు చంటి, ప్రమీలమ్మ, గుర్రమ్మ, రమాదేవి, నీతమ్మ, శాంతి, మోహన్, జాకోబు, సులోచన, కార్మికులు పాల్గొన్నారు.


కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల మోకాళ్ల నిరసన


మైదుకూరు బస్సు యాత్రలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రులు, మంత్రి

సామాజిక సాధికారత జగన్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి - మైదుకూరు (చాపాడు)

ఎన్నో దశాబ్దాల నుంచి మాటలకే పరిమితమైన సామాజిక సాధికారత అంశాన్ని చేతల్లో చేసి చూపించిన వ్యక్తి సిఎం జగన్మోహన్ రెడ్డి అని ఉప ముఖ్యమంత్రులు అంజాద్‌బాషా, నారాయణస్వామి, ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని పేర్కొన్నారు. సోమవారం మైదుకూరులో ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి అధ్యక్షతన సాధికారిక బస్సు యాత్రను నిర్వహించారు. మంత్రులు ఎమ్మెల్సీలు ,వైసీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, మైనార్టీకి చెందిన వారిని డిప్యూటీ సిఎంలుగా చేసిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు. నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజలను ఆదుకు ంటున్నారన్నారు. చంద్రబాబు నాయుడికి అన్ని అవయవాలు దెబ్బతిన్న వ్యక్తి కావడంతో ఇక రాజకీయాలకు దూరంగా ఉండాల్సిందే అన్నారు. జగన్ హయాంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పదంలో నడుస్తున్నారన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ జగనన్నను మనసునిండా కడప ప్రజలు పెట్టుకున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల వారు బాగుండాలని జగన్ కోరుకుంటున్నారని అన్ని రంగాలలో ఆయన ముందుకు వెళుతున్నారన్నారు. ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ 2014లో 26 మంది మంత్రులకుగాను 9 మందికి మాత్రమే అణగారిన వర్గాలకు మంత్రి పదవులు ఇచ్చారన్నారు. జగన్ ఏకంగా 25 మందిలో 17మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్, ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ సలహదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు 'కెజిబివి' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కలసపాడు : అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయి త్రోబాల్, డిస్కస్ పోటీలకు పెండ్లిమర్రి కస్తూర్బాగాంధీ పాఠశాలలో చదువుతున్న ఎం. అమృత, ఒ. ఐశ్వర్య ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ కె. రెడ్డి జ్యోతి పేర్కొన్నారు. సోమవారం ఆవె విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలపై చక్కటి నైపుణ్యాన్ని ఇచ్చి రాష్ట్ర స్థాయి ఎంపికకు కృషిచేసిన పిఇటి వాణిని మొదట అభినందించారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన వారికి డిసెంబర్ 12న, నంద్యాలలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శిక్షణ కార్యక్రమానికి పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలోకస్తూర్బా గాంధీ పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సరైన విద్యతోనే మెరుగైన సమాజం : జడ్జి

ప్రజాశక్తి-కడప : సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చునని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవం, బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం ప్రభుత్వ బాలుర గృహంలో నిర్వహించారు. కార్యక్రమంలో చిల్డ్రన్ హెూమ్ సూపర్డెంట్ వీరయ్య, జిల్లా పర్యవేక్షణ అధికారి జి చెన్నారెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ దేవరాజు, కేసు వర్కర్ సుదర్శన్ రెడ్డి, జోనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్స్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి : డిసిసి

ప్రజాశక్తి - కడప

సిఎం కెసిఆర్ పాలనలో ప్రజల స్వప్నం నెరవేరలేనది, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని గుండ్లకుంట శ్రీరాములు తెలంగాణ ప్రజలను కోరారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని, తెలంగాణను ఎలా అభివృద్ధి చేయాలో కాంగ్రెస్‌కు తెలుసునని అన్నారు. ప్రజల ఆకాంక్షలు తెలిసే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారన్నారు. సిద్ధాంతాల ఆధారంగా నడిచే పార్టీ కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో జరిగే అవినీతిపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తారని స్పష్టం చేశారు. సమావేశంలో కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - కడప అర్బన్


విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబు

వైఎస్ఆర్ కడప జిల్లా యుటిఎఫ్ నూతన కమిటీని ఆదివారం నగరంలోని యుటిఎఫ్ భవన్ లో నిర్వహించి జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఎన్. నాగార్జునరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా మాదన విజయ కుమార్, సహాధ్యక్షులుగా వై.రవికుమార్, డి.సుజాత రాణి, ప్రధాన కార్యదర్శిగా పాలెం మహేష్ బాబు, ట్రెజరర్ గా కె.నరసింహారావు, కార్యదర్శులుగా చెరుకూరి శ్రీనివాసులు, డి.వి.రవీంద్రుడు, కె.చెన్నయ్య, డి.గురుప్రసాద్, సి.వి.రమణ, వి.పర్వీన్, ఎస్.ఏజాక్ అహ్మద్, వి.మురళీకృష్ణ, ఎల్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలెం మహేష్ బాబు, మాదన విజయకుమార్, డి.రూతు ఆరోగ్య మేరీ, ఎస్.ఓబుల్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం.ప్రభాకర్, ఆడిట్ కమిటీ సభ్యులుగా యస్. శశిధర కుమార్, ఎం.సుందరం, జి.రవిశంకర్,టి.శివ ప్రసాద్, టి.వి.రమణ, సీపీఎస్ జిల్లా కన్వీనర్ గా సి.సుదర్శన్, కోకన్వీనర్లుగా ఎస్.కరీముల్లా, ఎన్. పవన్ కుమార్, కె.గంగయ్య , ఎన్.అయ్యవారు రెడ్డి ఎన్ని కయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాయుడు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా మరో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా పరిశీలకులుగా వ్యవహరించారు.

దర్గా స్థలాన్ని కాపాడాలి

ప్రజాశక్తి - కడప అర్బన్


మాట్లాడుతున్న దర్గా పీఠాధిపతి

నగరంలోని రవీంద్ర నగర్‌లో ఉన్న మురాదియా నగర్ దర్గా స్థలం కబ్జా కాకుండా కాపాడాలని దర్గా పీఠాధిపతి సయ్యద్ మహమ్మద్ తాహిరుల్లా ఖాద్రి కోరారు. సోమవారం ప్రభుత్వ ఖాజీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల కిందట దర్గాకు సంబంధించిన స్థలాన్ని ముగ్గురు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నంలో భాగంగా గోడ నిర్మించారని పేర్కొన్నారు. ఈ విషయంపై కలెక్టర్, డిఆర్‌ఒ, కార్పొరేషన్ కమిషనర్, ఆర్డీవో, తహశీల్దార్, వక్ఫ్ బోర్డు అధికారులకు వినతి పత్రాలు అందజేశామని తెలిపారు. స్పందించిన డిఆర్‌ఓ రెవిన్యూ సిబ్బందిని పంపించి స్థలాన్ని పరిశీలించారని చెప్పారు. కొందరు రాజకీయ నాయకులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రతిభా పురస్కారం ప్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని రాజుహై స్కూలుకు చెందిన విద్యార్థిని ఎన్.శివ ధరణి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించడంతో బి.సి. సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురష్కారం అందించారు. బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్, రాజు హై స్కూలు కరస్పాండెంట్ పార్వతమ్మ మెమెంటో, పారితోషకం అందించారు. విద్యలో బాగా రాణిస్తున్న విద్యార్థులకు మెమోంటోలు, పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాసా కోదండ రామ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే, సతీమణి సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకుని బి.సి.సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, విద్య ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజు హై స్కూలు ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, బొజ్జా ఓబయ్య, బి.సి. సంక్షేమ వేదిక నాయకులు చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆలూరు వెంకట సుబ్బయ్య, బి.సి.జిల్లా నేత గంగాధర్ యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోయలకుంట్ల శ్రీనివాసులు, చేనేత విభాగం కడపజిల్లా అధ్యక్షులు కల్లేపల్లి వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాని ఉపాధ్యాయులు సురేంద్ర, రిహాన, ధనలక్ష్మి, మహేశ్వరి, భారతి, రాజ్యలక్ష్మి, శాంతి పాల్గొన్నారు.

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంపై టిడిపి సీనియర్ నాయకులు ఆలంకాని పల్లె లక్ష్మిరెడ్డి, కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జి వి ఎస్ అమీర్ బాబు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కొండాయపల్లె ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, జయరామిరెడ్డి, నాయకులు మామిళ్ళ శివ, మేకల వెంకటేష్ యాదవ్, నాసర్ అలీ, నాగేంద్ర నాయుడు, ఓబుల్ రెడ్డి, చిప్పగిరి శీను, మీనాక్షి, స్వర్ణలత, ఉమాదేవి, మల్లేశ్వరి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలి

కడప అర్బన్ : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కామనురు శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు బి.ఎన్. నాగసుబ్బయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం ఉద్యోగ సంఘాలతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. యాజమాన్యం బకాయిలు చెల్లించకపోతే ఉద్యోగులకు ఉద్యమాలే శరణ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, డిస్కాం అధ్యక్షులు ఎన్. శివ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయబ్ రసూల్, రాజంపేట డివిజన్ అధ్యక్షుడు ఏరికల రెడ్డి, మైదుకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షులు షరీఫ్, కడప డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శివప్రసాద్ రెడ్డి, గోపీనాథ చార్యులు, జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

'సెయింట్ జోసెఫ్' విద్యార్థుల విజయ కేతనం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్ర ప్రదేశ్ అంతర్ జిల్లాల ఛాంపియన్‌షిప్ పోటీలలో కడప సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. చిత్తూరు జిల్లా అరగొండ మండలం అపోలో ఈశా విద్యానికేతన్ స్కూల్లో అంతర జిల్లా ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. పోటీలలో కడప జిల్లా సెంట్ జోసెఫ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఫుట్ బాల్ లో బంగారు, కాంస్య పతకాలు సాధించారు. క్రికెట్ టీంకు శ్రీరాజ్ , వాలీబాల్ టీంకు మధుబాబు, కబడ్డీ టీంకు షాహుద్దీన్ నాయకత్వం వహించారు. క్రికెట్, వాలీబాల్ పోటీల్లో ఫస్ట్ ప్రైజ్ గా బంగారు పతకం, కబడ్డీ పోటీల్లో థర్డ్ ప్రైజ్ గా కాంస్య పతకం పొందారు. ఆట పోటీలలో పథకాలు సాధించిన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఫాదర్ ఎల్. ఆరోగ్య స్వామి, ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి, అసిస్టెంట్ ఫాదర్ చంద్ర అభినందించారు.

జాతీయ స్థాయి చెస్ టోర్నీలో క్రీడాకారుల ప్రతిభ

కడప : నెల్లూరులోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశలాలో నిర్వహించిన ఇందిరా గాంధీ మెమోరియల్ నేషనల్ లెవెల్ ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్ లో కడప జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపించి బహుమతులు సాధించారని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారి తెలిపారు. అండర్ -19 బాలికల విభాగంలో లక్ష్మీ, మనుశ్రీ మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. అండర్-7 బాలికల విభాగంలో అమీనా నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. ఆర్డర్-9 బాలికల విభాగంలో పూజ ఐదవ స్థానంలో, అండర్ -13 బాలికల విభాగంలో తేజోమయి మూడవ స్థానంలో నిలిచిందన్నారు. అండర్-11 విభాగంలో ఖ్యాతిమయి రెండవ స్థానంలో, అండర్-15 బాలికల విభాగంలో స్పందన రెండవ స్థానంలో, అండర్-7 బాలుర విభాగంలో రేవంత్ పదవ స్థానంలో, అండర్-9 బాలుర విభాగంలో వర్ధన్ తొమ్మిదవ స్థానంలో ప్రవీణ్ 11వ స్థానంలో నిలిచి బహుమతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్ చేతులమీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంటులో వివిధ ప్రాంతాల నుంచి దాదాపుగా 240 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు.

నాయకత్వ లక్షణాలే ధ్యేయం

కడప : కెడేట్లలో స్నేహం, జట్టు కృషి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం పెంపొందించడమే క్యాంపుల ప్రధాన ఉద్దేశమని న్సిసి 30 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజ్‌కుమార్ తాప అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగా కాలనీలో నిర్వహిస్తున్న 12వ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా సోమవారం ఎన్‌సిసి కెడేట్లకు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా నివారించాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు.

ఘనంగా గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు

చెన్నూరు : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ నిర్వాహకులు కె.హరికృష్ణ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెడ్మాస్టర్ ఏ.పద్మనాభం, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హెచ్ఎం రోజు ఒక గంట సేపయినా గ్రంథాలయానికి వచ్చి పేపర్ చదివడం అవాటు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి వెంకటేశ్వర్లు, బి. వీర శేఖర్ పాల్గొన్నారు **చింతకొమ్మదిన్నె :** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పి.ఇబ్రహీం ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహశీల్దార్ నారాయణ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. అనంతరం విద్యార్థులకు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు **పోరుమామిళ్ల :** పట్టణంలోని ఒఎల్ఎఫ్ బాలికల ఉన్నత పాఠశాలో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఇందు లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు గెలిచిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి అఫ్రిది ఆధ్వర్యంలో, జె.వి.వి జిల్లా కార్య వర్గ సభ్యులు ఖాసీం వల్లి, హెచ్ఎం చిత్తా ఆరోగ్య రాణి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో దాదాపు 43 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ఒంటిమిట్ట : మండలపరిధిలోని గొల్లపల్లి పంచాయతీ, నరవకాటి పల్లి దళితవాడ కాలనీ, కొత్తపల్లి గ్రామాల్లో సోమవారం టిడిపి నాయకులు గంటా నరహరి అధ్వర్యంలో గంటా ఛారిటబుల్ ట్రస్ట్ తరపున మహిళలకు చీరలు పంపిణీ చేశారు, అనంతరం భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మాజీ సర్పంచ్ ఎస్. నరిసిహులు, యల్లయ్య యాదవ్, అయ్యవారయ్య, రవి శంకర్, గపూర్, నాగేంద్ర, చిన్నపరెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే రావాలి : ఎంపిపి

చెన్నూరు : ఎపికి మళ్లీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రావాలని మండల అధ్యక్షులు చీర్ల సురేష్‌యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని మూడవ సచివాలయంలో వైఎస్ఆర్ పార్టీ జెండా పార్టీ కన్వీనర్జి భాస్కర్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మండల కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమంలో మాట్లాడుతూ అనేక సంక్షేమం పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. విద్యార్థులకు అమ్మఒడి, రైతులకు రైతు భరోసా, వైఎస్ఆర్ చేయూత, అనేక ప్రవేశపెట్టి ప్రజలకు చేయూత అందించారని అన్నారు. ప్రతి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు (చిన్న) ఆర్ఎస్ఆర్, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎస్వి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, రఘురాం రెడ్డి, అసత్ అలీ, చంద్ర, నిత్యపూజయ్య, ప్రదీప్ కుమార్ రెడ్డి, టి.ఎన్ కుమార్‌రెడ్డి రాజు, హరి, అధికారులు ఇఒపిఆర్‌డి సురేష్ బాబు, ఎంఇఒ- 2 సునీత, ఎపిఎం గంగాధర్, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సచివాలయం త్రీ డిజిటల్ అసిస్టెంట్ చైతన్య మహిళలు పాల్గొన్నారు **కడప అర్బన్ :** రాష్ట్రం,, జిల్లా అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సిఎంను చేద్దామని ఈస్ట్ జోన్ ఇన్‌ఛార్జి తోట కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని 4వ డివిజన్‌లో కార్పొరేటర్, జెఎసి కో-ఆర్డినేటర్ మల్లికార్జున అధ్యక్షత జగనన్నే ఆంధ్ర ప్రదేశ్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు.

రాష్ట్రాభివృద్ధి 'బాబు'తోనే సాధ్యం

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు

ప్రజాస్వామ్యయుత పాలన చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరైన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాములేటి నరసింహులు సూర్యనారాయణరెడ్డి సానేపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, చాగంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రమణారెడ్డి, ప్రదీప్, రామాంజి, అమీర్, ఆరిఫ్, ఖాసిం, స్థానికులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వరద

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా అప్రజాస్వామిక పద్ధతిలో పరిపాలన చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన అవసరం వచ్చిందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వీరన్నగట్టుపల్లె, ఇడుపులపాయ గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరిగి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి నాయకులు జయచంద్రారెడ్డి, బాబా, కావలి భాను, దర్బార్, ఈశ్వరయ్య, శేఖర్, ఇడుపులపాయ పిపి చెంద్రాయుడు, వెంకటస్వామి, పోతిరెడ్డి శివ, గిడ్డ చిన్నరాయుడు, గొటూరు నాగభూషణం, తెలంగాణ వలి, వీరభద్ర, డక్కా రమేష్, మడక శ్రీనివాసులు, జనసేన సమన్వయకర్త డాక్టర్ హరీష్, శ్యామ్ యూత్ లీడర్ దేవా, మల్లికార్జున, మురళి పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై హర్షం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు చేయడం పట్ల టిడిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం టిడిపి మండల నాయకుడు అజ్జుగుట్ట రఘునాథ్‌రెడ్డి, కడప పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మురళిమోహన్ యాదవ్ వేర్వేరుగా హర్షం వ్యక్తం చేశారు. తమ అధినేతకు రెగ్యులర్ బెయిల్ మంజూరు పట్ల టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

ఖాజీపేట : చంద్రబాబు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం పట్ల టిడిపి శ్రేణులు సోమవారం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో పెట్టడం ఎవరితరం కాదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, టిడిపి జిల్లా మాజీ మహిళా ఉపాధ్యక్షురాలు రెడ్యం లక్ష్మీ ప్రసన్న, సీనియర్‌నేత చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్యం అరుణాదేవి, బి.మఠం మండల సీనియర్ నేత ముడమాల పోలిరెడ్డి, గంగుల వెంకటరామయ్య, దవనం ఓబులు పాల్గొన్నారు. మండలంలోని రెడ్యం స్వగృహం దుంపలగట్టులో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకున్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

కార్తీక మాసం తొలి సోమవారం పురస్కరించుకొని పట్టణ పరిధిలోని మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాల, శివ మాలధారణ భక్తులకు అన్నదానం (భిక్ష) వైసిపి నాయకులు జేసిఎస్ పట్టణ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ ఏర్పాటు చేశారు. కార్యక్ర మాన్ని మునిసిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి ప్రారంభించారు. వైసిపి సీనియర్ నాయకులు యర్రా వెంకట్ సుబ్బయ్య, రసూల్, దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న వైసిపి నాయకులు

శైవక్షేత్రాల్లో పోటెత్తిన జనం

ప్రజాశక్తి - కొండాపురం

కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో శివాలయాల్లో ఉదయం ఆరు గంటల నుండి శివ నామస్మరణతో భక్తులు పోటెత్తారు. మండలంలోని గండికోటలో నీటి సామర్థ్యం తగ్గడంతో బాలప్ప కోనకు పాత రహదారి బాగా ఏర్పడడంతో బొందల దిన్నె పాత చామలూరు ఎర్రగుడి ద్వారా బాలప్ప కోనకు భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. విశేష పూజలతో భక్తులు పాల్గొన్నారని ఆలయ నిర్వాహకుడు మిట్టా భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నీలమల్లేశ్వర స్వామి కోనలో కూడా అధికంగా భక్తులు హాజరయ్యారు.

విద్య ప్రాముఖ్యతను బాలికలు గుర్తించాలి

ప్రజాశక్తి - చాపాడు

బాలికలు విద్య ప్రాముఖ్యతను గుర్తించి బాగా చదువుకోవాలని సిడిపిఒ సావిత్రమ్మ పేర్కొన్నారు. ప్రపంచ బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా చాపాడు కస్తూరిబా బాలికల పాఠశాలలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రమ్మ మాట్లాడుతూ బాల్య వివాహం వల్ల చాలా నష్టాలు ఉంటాయన్నారు. చెడు స్పర్శ, మంచి స్పర్శ గురించి తెలుసుకోవాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.సునీత బాలల హక్కులపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగం, ఎంతవరకు ఉపయోగించాలి గురించి వివరించారు. మొబైల్ తరచూ వాడడం వల్ల కంటి చూపు దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జి.మహేష్, పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, యునస్ బాషా, లక్ష్మిప్రసన్న, అవుట్ రిచ్ వర్కర్ సుబ్బరత్న, సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జి.సునీత

క్రైం కార్నర్

లారీ ఢీకొని అయ్యప్ప భక్తుడు మృతి

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో జయరాం పేటకు చెందిన అయ్యప్ప భక్తుడు పొలం నాగరాజు (50) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రాజ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. ఖాజీపేట మండలానికి చెందిన అయ్యప్ప భక్తులు కొందరు కార్తీక సోమవారం సందర్భంగా తెల్లవారు జామున లంకమల్లలోని శివాలయం వెళ్లేందుకు నడుచుకుంటూ వెళ్తుండగా చివరగా వెళ్తున్న నాగరాజును వెనుకవైపు నుంచి లారీ వచ్చి ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని, వ్యవసాయం కుటుంబానికి చెందిన వారని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.


మృతి చెందిన నాగరాజు

పరిహారం కోసం ఎదురుచూపులు

పెద్దగురువలూరు-కుచ్చుపాప వంతెన రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులు


అధికారికంగా ప్రారంభానికి నోచని వంతెన

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని పెద్ద గురువలూరు కుచ్చుపాప గ్రామాల మధ్య కుందూ నదిపై నిర్మించిన వంతెన ప్రారంభానికి నోచుకోలేదు. ఈ వంతెనకు సంబంధించి అనుసంధాన రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు చేయకపోవడంతో వారు ఎదురు చూస్తున్నారు. 2010లో వంతెన నిర్మాణాన్ని ప్రారంభించి, 2014 నాటికి పూర్తి చేశారు. వంతెనకు ఇరువైపులా అనుసంధాన రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో ప్రారంభం జరగలేదు. పెద్ద గురువులూరు, చిన్న గురువలూరు, శ్రీరాములపేట, అల్లాడుపల్లె, కుచ్చుపాప, నక్కలదిన్నె, రామ సుబ్బమ్మ కొట్టాల తదితర గ్రామాల ప్రజలకు ఈ వంతెన ప్రారంభమైతే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు తాత్కాలికంగా ఈ రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్నారు. అనుసంధాన రోడ్డు కోసం ఈ ప్రాంత రైతులు తమ పొలాలను రైతులకు ఇచ్చారు. నష్టపరిహారం మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేయడంతో పనులు నిలిచిపోయాయి. వంతెనకు ఇరువైపులా దారి కోసం 48 మంది రైతులు 4.72 ఎకరాల పొలాలను ఇచ్చారు. అప్పటిలో ఎకరా రూ.8 లక్షల వరకు విలువ ఉన్న భూములు ఇచ్చినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ఎకరా విలువ రూ.30 లక్షలు ధర పలుకుతోంది. బూడిదపాడుకు చెందిన 35 మంది రైతులు 3.80 ఎకరాలు, పెద్ద గురువలూరుకు చెందిన ఇద్దరు రైతులు 0.84 ఎకరాలు, కుచ్చుపాపకు చెందిన 11 మంది రైతులు 0.78 ఎకరాల భూములను రోడ్డు నిర్మాణానికి వ్యవసాయ భూములను ఇచ్చారు. 2016 నవంబర్‌లో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి హాజరైన అప్పటి జెసి రామారావుకు బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. స్వయానా జెసి రైతులతో కలిసి వంతెన దారి కోసం ఇచ్చిన పొలాలను పరిశీలించి పరిహారం ఇప్పించేందుకు ఏర్పాటు చేయాలని ఆర్‌డిఒకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన బదిలీ అనంతరం వచ్చిన ప్రతి అధికారి దృష్టికి సమస్యను వివరిస్తూ.. తీసుకెళ్లినప్పటికీ రైతులకు న్యాయం జరగలేదు. ఇటీవల చాపాడులో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రైతులు మళ్లీ తమ సమస్యను వివరించారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించి రోడ్డు పనులను పూర్తిచేసి వంతెనను ప్రారంభిస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

రైతులకు న్యాయం చేయాలి



వంతెన నిర్మాణానికి సహకరించి అనుసంధాన రోడ్డుకు భూములు ఇచ్చి ఉపాధి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇప్పటికైనా న్యాయం చేయాలి. భూమిలిచ్చి 13 ఏళ్లవుతోంది. వంతెన రోడ్డుకు భూములు ఇచ్చి అన్ని విధాలా నష్టపోయాం. ప్రస్తుతం భూములు మార్కెట్లో ఎకరా రూ.30 లక్షలు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలి. రోడ్డు నిర్మాణానికి 0.64 ఎకరాలు భూమినిచ్చాను.

- సత్య వేమారెడ్డి, రైతు, పెద్దగురువలూరు

భూమిలిచ్చి 13ఏళ్లవుతోంది




పెద్ద గురువులూరు వద్ద వంతెన నిర్మాణానికి భూమిలిచ్చి 13ఏళ్లవుతోంది. ఆ సమయంలో రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం అడగ్గానే భూములు ఇచ్చాం. వంతెన నిర్మించి రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం.

- పి.ఎల్లారెడ్డి, రైతు, పెద్దగురువలూరు

మసీదు అభివృద్ధికి తోడ్పాటునిస్తా : ఎంపీ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని గరుగువీధిలో నిర్మించిన ఆయేషా మసీదు అభివృద్ధికి తన వంతు తోడ్పాటునిస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక గరుగువీధిలో ముస్లింలు అందరూ కలిసి నూతనంగా నిర్మించిన ఆయేషా మసీదు ప్రారంభానికి సోమవారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజలు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. మసీదు ఆవరణలో ఎంపి ఆయేషా మసీదు కమిటీ అధ్యక్షుడు మదార్‌బాషాతోపాటు సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు. కొద్దిసేపు ఎంపీ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ముస్లింలంతా ఐక్యమత్యంగా ఉండాలని కోరారు. మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ షబ్బీర్‌వలి, డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఆయేషా మసీదు కమిటీ అధ్యక్షుడు మదార్‌బాషా, హజ్‌హౌస్ డైరెక్టర్ మునీర్, షాదీఖానా కమిటీ అధ్యక్షుడు బిఎస్ షెక్షావలి, పాతహల్ హకీం, టైల్స్ మౌలా, బాబా షరీఫ్, ఎంపిటిసి రహంతుల్లా ఖాన్, భారతి, మినరల్ డైరెక్టర్ సల్మా, హబీబ్, షామీర్, వార్డు మెంబరు బండల షుకూర్, నాయకులు పాల్గొన్నారు.


ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

సాగునీరిచ్చిన కలెక్టర్‌కు అభినందనలు : ఎమ్మెల్యే



కలెక్టర్‌ను కలిసేందుకు వెళుతున్న ఎమ్మెల్యే, రైతులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కడప కలెక్టరేట్‌లో రైతులు కలెక్టర్ విజయ్‌రామరాజును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంతో తన విన్నపం మేరకు మైలవరం డ్యాం నుంచి సకాలంలో వెలవలి, గోపవరం, పెద్దశెట్టిపల్లె, టంగుటూరు ఉపకాలువలకు సాగు నీరు అందించిన కలెక్టర్‌కు చిరు సత్కారం, కృతజ్ఞతలు తెలిపామన్నారు. ముందుగా ప్రొద్దుటూరు రోడ్డు భవనాల శాఖ అతిథిగృహంలో విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. టిడిపి రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చుతోందన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా టిడిపి నాయకులకు రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ప్రతి సంవత్సరం ఇలాగే రాజోలు నుండి ఇవ్వలేకపోతే మైలవరం డ్యాం ద్వారా సాగునీరు అందించాలన్నారు. పదివేల ఎకరాల సాగు భూమి ఈ ప్రధాన కాలువలపై ఆధారపడి ఉండగా రైతులకు కాలువలో పూడికతీత పనులు చేపట్టి 25 కిలోమీటర్ల మేర కాలువల మీద మెటల్‌రోడ్డు రస్తా రూ.7.5కోట్ల అంచనాతో కలెక్టర్ అంగీకారం కోసం నేడు కలెక్టర్‌కు ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. ఇప్పుడు అందిస్తున్న సాగునీరు ఖరీఫ్, రబీ పూర్తయ్యే వరకు అందించమని కోరనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలానికి చెందిన దాదాపు 500 మంది రైతులు, వైసిపి నాయకులు కలెక్టర్‌ను కలిశారు.

ఆటపాటలతోపాటు చదువూ ముఖ్యం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ బి.లక్ష్మీదేవి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులకు ఆటపాటలతోపాటు చదువు కూడా ముఖ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి పేర్కొన్నారు. సోమవారం ప్రొద్దుటూరు శాఖ గ్రంథాలయం, బాల బాలికల గ్రంథాలయంలో వారోత్సవాలు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయాన్ని టివి, సెల్‌ఫోన్‌లకు వృథా చేయరాదన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ టిసి మునిస్వామి నాయుడు, ప్రధానో పాధ్యా యుడు రవీంద్ర, రచయితల సాహితీవేత్త జింక సుబ్రహ్మణ్యం, ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిని టి.తిరుపతమ్మ, దొరసానిపల్లి జడ్పీహెచ్ పాఠ శాల మ్యాథ్స్ అసిస్టెంట్ సంజీవరెడ్డి, రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు, రామేశ్వరం చిల్డ్రన్స్ లైబ్రరీ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీంసాబ్, హెల్పర్ నాగలక్ష్మిదేవి పాల్గొన్నారు.

ముద్దనూరు : గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంఇఒలు నాగేశ్వర్ నాయక్, సుబ్బారావు పేర్కొన్నారు. జాతీయ గ్రంథాయం వారోత్సవాల్లో భాగంగా ముద్దనూరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. సోమవారం వారోత్సవాలు ముగింపు రోజున స్థానిక స్టేషన్ ప్రాథమిక పాఠశాలలో ముద్దనూరు గ్రంథాలయ అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజబాబు, శ్రీనివాసులు, సాంబశివారెడ్డి, ఉపాధ్యాయులు దస్తగిరి, భాస్కర్ పాల్గొన్నారు.

వేంపల్లె : ప్రపంచ జ్ఞానం, లౌకిక జ్ఞానంతోపాటు శాస్త్రీయ సామాజిక రంగాల పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా దోహదపడతాయని వైఎస్‌ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఎంఇఒ స్టాలిన్ ఐజాక్ చెప్పారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా వేర్వేరుగా సభలు నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ లైబ్రరీయన్ మాధవరావు, గ్రంథాలయ శాఖ అధికారి వనజాకుమారి, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ నాగలక్ష్మిదేవి, శ్రీనివాసులు, డాక్టర్ మల్లేశ్వరమ్మ, కంప్యూటర్ శాఖ అధ్యాపకురాలు కిరణ్మయి, శ్రీనివాసులు, డ్రాయింగ్ మాస్టర్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


చాపాడు : చాపాడు గ్రంథాలయంలో వారోత్సవాలు ముగింపు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి శివశంకర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఎంఇఒ రవిశంకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సావిత్రి, ఉర్దూ హైస్కూల్ హెడ్ మాస్టర్ ఫైరోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు అజీజ్ అహ్మద్, బాల చౌడయ్య పాల్గొన్నారు.

సింహాద్రిపురం : పక్కా ప్రణాళికతో చదివితేనే విజయం తథ్యమని ఎంఇఒ శారద పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల్లోని పుస్తకాలు, దినపత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ముందుగా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థల దాత మల్లికార్జున్‌రెడ్డి, గ్రంథాలయ శాఖ అధికారి శేఖర్, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఉమామహేశ్వరమ్మ, ఉపాధ్యాయులు సూర్య చంద్రారెడ్డి, వరలక్ష్మి, వివేకానంద స్కూల్ చాంద్ బాషా పాల్గొన్నారు.

ముంపువాసులకు ప్రత్యేక ఫిర్యాదు కౌంటర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

గండి కోట ముంపువాసులకు ప్రత్యేక ఫిర్యాదు కౌంటర్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ఉదయం ఆర్‌డిఒ శ్రీనివాసులు, రైతు లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే గండికోట ముంపువాసులు నేరుగా ఇక్కడ ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉండేందుకు రైతులకు, ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండి సమస్యలను పరిష్కరిస్తారని తెలి పారు. అనంతరం ఆర్‌డిఒ శ్రీనివాసులుతో జమ్మలమడుగు నియోజకవర్గంలోని పలు మండలాల రైతుల సమస్యలను చర్చించారు. వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.


ఆర్‌డిఒ, రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు

జనం మెచ్చిన జగనన్న పాలన : ఎంపిపి-1 పాలగిరి రేణుక, వీరప్రతాప్

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎంపిపి-1 పాలగిరి రేణుక, ఉప్పలూరు వైసిపి నాయకులు పాలగిరి వీర ప్రతాప్ అన్నారు. వారు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ జగనన్న జనం మెచ్చిన పాలన సాగిస్తూ ప్రజల మన్నలను పొందారన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ అన్ని వర్గాలకు జగనన్న అండగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్ర, ప్రజల ఆర్థికాభివృద్ధికి సిఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు తీర్చిదిద్దారన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. సిఎం, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. ముద్దనూరు మండలం, ఉప్పలూరు గ్రామ పంచాయతీని అభివృద్ధి బాటలో నిలబెట్టేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు పాటుపడతామన్నారు. వైసిపి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పాటుపడతామన్నారు. జగనన్నను ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు తమ అత్యంత విలువైన ఓటును వైసిపికి వేసి, వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని రేణుక, వీర ప్రతాప్ కోరారు.




మళ్లీ జగనే సిఎం కావాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పేదలకు మంచి జరగాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి అని పులివెందుల మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్థానిక మిస్సమ్మ బంగ్లా సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భవిష్యత్తు బాగుండాలని ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా, వాటి మొత్తం రూ.37 కోట్లకు సంబం ధించిన బోర్డింగ్, పార్టీ జెండాను మనోహర్‌రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, జేసియస్ ఇన్‌ఛార్జి పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ సలీమా, ఖాదర్ బాషా, గాజుల శైలజ, ర పార్టీ నాయకులు రసూల్, ఏర్వా వెంకట్ సుబ్బయ్య, సిద్దయ్య, సోపాల్ వీర, బ్యాటరీ ప్రసాద్, సచివాలయం కన్వీనర్లు గూడూరు జగన్, బాబ్జీ, గృహ సారథులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఎర్రగుంట్ల : రాష్ట్రంలోని పేదల సంక్షేమ ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పాలన చేస్తోందని జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య పేర్కొన్నారు. చిర్రాజుపల్లి గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. కార్యక్ర మంలో ఎంపీడీవో రంతుల్లయ్య, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు : మండలంలోని బొందలకుంట సచివాలయంలో సోమవారం మండల సచివాలయం కన్వీనర్ చింతాటి సుమంత్ యాదవ్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, వైసిపి నాయకులు మధుసూదనరెడ్డి, శ్రీనివాసులు, అశోక్‌కుమార్, రఘురామిరెడ్డి, గంగయ్య పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

ముద్దనూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం వైసిపి మండల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు. ముద్దనూరు, రాజులగురువాయపల్లి, ఆరవేటిపల్లి గ్రామాలకు నూతనంగా నియమించిన నలుగురు వాలంటీర్లకు నియామక పత్రాలు అందిజేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను చేరువ చేయాలని ఎంపిడిఒ వారికి సూచించారు. నాయకులు రాజుల శంకర్‌రెడ్డి, కత్తెమ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపిక

వేంపల్లె : స్థానిక వైఎస్‌ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని యూనివర్సిటీ కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ప్రతిభ చూపిన మానస విద్యార్థిని సోమవారం ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర అభినందించారు. యోగి వేమన విశ్వవిద్యాలయ మహిళల కబడ్డీ ఎంపికలో తమ కళాశాలలో వి.మానస బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతోందన్నారు. ఈనెల 22 నుండి 25వ తేదీ వరకు దక్షిణ భారత విశ్వవిద్యాలయాల మహిళల కబడ్డీ పోటీలు తమిళనాడులోని కరైకుడి అలగప్ప యూనివర్సిటీలో జరుగు తున్నట్లు చెప్పారు.